జైలు అదాలత్‌లో ఆరు కేసులు పరిష్కారం

మహ బూబ్‌నగర్, ఫిబ్రవరి 22 : జైలు ఆదాల త్‌లో మొత్తం 6 కేసులను పరిష్కరించినట్లు ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి మమత రెడ్డి తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా జైలులో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆదేశాల మేరకు న్యాయమూర్తి మమతా రెడ్డి ఆదాల త్‌ను నిర్వహించారు. ఆదాల త్‌లో జైలులో ఉన్న ఖైదీలు వారు వారిపై మోపడిన నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ మేరకు వారు అనుభవించిన జైలులో ఉన్నా కాలాన్ని తీసివేసి కొంతకాలం పాటు శిక్షకాలం పూర్తి అయిన తర్వాత వారిని విడుదల చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు విజయ్ కుమార్, ఉదయ్‌నాయక్, సయ్యత్ జకీయ్య సుల్తానా, మొహమ్మద్ ఉమర్, మల్లా డ్డి, జైలర్, ఖైదీలు పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

స్థాయిని బట్టి బోధించాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయ ణపేట టౌన్, ఫిబ్రవరి 22 : విద్యార్థుల స్థాయిని బట్టి బోధన అందించాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ సూచించారు. శనివారం పట్ట ణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అకాడమిక్ లీడర్‌షిప్ తీసు కోవాలన్నారు. పాఠశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను డ్యాష్ బోర్డు ఆధారంగా సమీక్షించి మెరు గైన బోధన పద్ధతులు అమలు చేయాలని పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ మెనూ పాటిం చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్రమ శిక్షణ చర్యలు తీసు కోహాలని డీఈవో గోవిందరాజులును ఆదేశించారు. కార్య క్రమంలో ట్రైనీకలెక్టర్ గరిమనరుల, ఎంఈవో బాలాజీ, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉన్నారు.

కాంప్లెక్స్ హెచ్ఎంతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

కార్మికుల సంక్షేమానికి టీయూసీసీ పనిచేస్తుంది

- టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారి

సమావేశంలో మాట్లాడుతున్న టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారి

జడ్చర్ల, ఫిబ్రవరి 22 : దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల సంక్షేమానికి కోసం టీయూసీసీ ఎల్లప్పుడు పనిచేస్తుందని టీయూసీసీ(ట్రేడ్ యూనియన్ కో ఆర్డినేషన్ సెంటర్) జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. శనివారం జడ్చర్లలోని హోటల్ సిందురలో టీయూసీసీ స్టేట్ కాన్ఫరెన్స్ డెలిగేట్స్ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ హాజర య్యారు. ఈ సమా వేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ యాదయ్య, శ్రమశక్తి అవార్డు గ్రహీత చాంద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తివారి మాట్లాడుతూ భారతదేశంలో టీయూసీసీ ఒక ఇండిపెం డెంట్ కమిటీగా పనిచేస్తుందని తెలిపారు. టీయూసీసీ రాజకీయాలకు దూరంగా ఉంటుందన్నారు. దేశంలో 12మేజర్ యూనియన్‌లు ఉంటే అందులో ఒక టీయూసీసీ అని తెలిపారు. టీయూసీసీ సుభాష్‌చంద్రబోస్ ప్రేరణతో పనిచేస్తుందని, 21 రాష్ట్రాల్లో 25లక్షల మెంబర్‌షిప్ ఉన్నట్లు వివరించారు. బొగ్గు, డిఫెన్స్, రైల్వే, నిర్మాణరంగం, దవాఖానల్లో అసం ఘటిత కార్మికుల కోసం పనిచేస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వం బడ్జెట్‌కు ముందు ట్రేడ్ యూనియన్లతో సమావేశం నిర్వ హించి కార్మికుల సమస్యలపై మాట్లాడటం జరిగిందన్నారు. దేశంలో 52కోట్ల మంది కార్మికులు ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు 8లక్షల మంది ఉన్నారని, వారు ప్రభుత్వం నుంచే బెనిఫిట్స్‌ను ప్రజలు క్షేత్ర స్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. కోటి14లక్షల మంది మత్స్యకారులు ఉన్నారని వారిని కార్మికులుగా గుర్తించి చేపలు గడ్డుపెట్టే సమయంలో మూడు నెలలపాటు వారు చేపలను పట్ట డానికి వెళ్లారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. సమావేశంలో గణేశ్‌రావు, అబ్రహం, కన్నయ్య, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణయ్య, చంద్రశేఖర్, సాధికబేగం, కృష్ణారెడ్డి, శివకుమార్, రామ్మోహన్ ఉన్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

- బంగారు భవిష్యత్‌కు ఇష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి
- పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 22 : విద్యార్థులు ఫోన్ ఉంటే చాలు లోకాన్నే మర్చిపోతున్నారు.. చదువును నిర్లక్ష్యం చేస్తూ ఫోన్లో వీడి యోలు, స్నేహి తులతో చాటింగ్‌లు చేస్తూ కాలాన్ని వృథా చేస్తున్నారని, విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ జీఎన్. శ్రీనివాస్ సూచించారు. శనివారం మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రెయిన్‌బో హైస్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రెయిన్‌బో ఫెస్ట్-2025' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఇతర ఇష్టమైన రంగాల్లో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవా టుగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదివితే సన్మార్గంలో పయనించే అవకా శాలుం టాయన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పీయూ వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రెయిన్‌బో హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెయిన్‌బో ఫెస్ట్‌లో విద్యార్థులు కళాత్మక, సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పిల్లలకు ప్రేరణ, నీతి నిజాయితీ, అంకిత భావంతో ఎలా ఉండాలో సలహాలు ఇవ్వడంతో పాటు పిల్లలు నిర్ణయించుకున్న ఆశ యాలకు, వారి బంగారు భవి ష్య త్తుకు అనుగుణంగా వారికి ఇష్ట మైన రంగంలో ఎంచుకున్న కేటగిరీలో తోడ్పాటు అందించాలంటూ వారి అభిరుచికి అను గుణంగా లేకుంటే జరిగే పరిణామాలపై రూపొందించిన ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అక్కడున్న అందరినీ కన్నీరు పెట్టించింది.

అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో రెయిన్‌బో స్కూల్ కర స్పాం డెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, గౌతమ్ మోడల్ స్కూల్స్ చైర్మన్ వెంకట్ నారాయణ, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్దన్, ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్, అధ్యాపక, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి వెంచర్‌లో పది శాతం భూమి ఇవ్వాలి

మిడ్జిల్, ఫిబ్రవరి 22 : మిడ్జిల్ మండల కేంద్రంలో 2007 నుంచి 2024 వరకు మిడ్జిల్ గ్రామపంచాయతీ పరిధిలో అయిన టువంటి వెంచర్‌లో జీపీకి రావల్సిన పది శాతం స్థలాన్ని ఇవ్వని యజమానులపై చర్యలు తీసు కోహాలని మాజీ ప్రజాప్ర తినిధులు, గ్రామస్తులు ఎంపీడీవో గీతాంజలికి ఫిర్యాదు చేశారు. వెంచర్ యాజమాన్యాలపై చర్యలు తీసు కొని జీపీకి రావల్సిన పది శాతం భూమిని గ్రామ పంచాయతీకి రిజిస్టర్ చేయాలని కోరారు. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు భాస్కర్, గోపాల్, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి రవీంద్ర, సురేశ్‌కుమార్, ఆనం దగౌడ్, జగన్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నవా బ్‌పేట, ఫిబ్రవరి 22 : సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నవాబ్‌పేట డిప్యూటీ తాసీ ల్దార్ సువర్ణ తెలిపారు. శనివారం డిప్యూటీ తాసీ ల్దార్‌గా సువర్ణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీటీగా పని చేసిన గాయత్రి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బదిలీ కావడంతో.. మహబూ బ్‌నగర్ రూరల్ మండలంలో డీటీగా పని చేస్తున్న సువర్ణ నవాబ్‌పేట డీటీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీటీ సువర్ణ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఏవైనా సమస్యలుంటే తమను నేరుగా కలవచ్చని సూచించారు. మండలంలోని అన్ని వర్గాల వారు తనకు సహకరించాలని కోరారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డీటీ సువర్ణ

తల్లిదండ్రులను విస్మరిస్తే కఠిన చర్యలు

నవా బ్‌పేట, ఫిబ్రవరి 22 : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను విస్మరించే కొడుకులపై చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఫస్ట్‌క్లాస్ స్పెషల్ మొబైల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మునవర్ హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని కొండా పుల్‌లో జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మార్చి 8వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే లోక్ అదాల తు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ యోగేశ్వర్‌రాజ్‌యాదవ్, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, రామకృష్ణగౌడ్, ఎస్సై విక్రమ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి మునవర్ హుస్సేన్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mohd Mahabub S/o Mohd Chand Pasha, aged 50 years, Occ: Business, R/o H.No. 1-1-74/A, Mothinagar, Mahabubnagar. **Applicant / Borrower / Property holder** Shabana Begum W/o Mohd Mahabub, aged 37 years, Occ: House hold, R/o H.No. 1-1-74/A, Mothinagar, Mahabubnagar. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లు ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు. లేని పక్షంలో ఇల్లు ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: All that the part and parcel of residential house open plot No.38 part, extent 100 Sq.yards, in Sy.no. 227/7, situated within the limits of Mothinagar area, Boyapally, Mahabubnagar Municipality & Dist. **Bounded by: East:** remaining part of plot no.38, **West:** plot no.37, **North:** 20 ft road, **South:** Plot No.39.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Krishnaveni W/o Chakali Narsimulu, aged 27 years, Occ: Agriculture, R/o H.No. 2-41, Peddapur Village, Kothapally Mandal, Narayanapet Dist. **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లు ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు. లేని పక్షంలో ఇల్లు ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: All that the part and parcel of residential house No.1-51/A total extent 61.88 Sq.yards, ground floor RCC roof plinth area 224 Sq.fts, situated within the limits of Peddapur Village, Kothapally Mandal, Narayanapet Dist..
Bounded by: East: House of Sukkappa, **West:** 10ft road, open place of C. Kistappa, **North:** open place, House of Nagappa, **South:** House of C.Kistappa, CC Road.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, K.Narsimulu S/o K.Bhagavanthu, aged 50 years, Occ: Business, R/o H.No. 1-9-103, Simhagiri, Newgunj, Mahabubnagar Dist. **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లు ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు. లేని పక్షంలో ఇల్లు ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: All that the part and parcel of residential house open plot No.6, extent 315 Sq.yards, in Sy.nos. 2 situated within the limits of Yenugonda Mahabubnagar Dist..
Bounded by: East: 15ft road, **West:** open place of others, **North:** plot no.2, **South:** plot no.4&5.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Keshapogu Saritha W/o Madasu Venkatesh, aged 42 years, Occ: Pvt.Employee, R/o H.No. 14-10-79/9/A, Vigneshwara Colony, Marlu, Mahabubnagar Dist. **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లు ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు. లేని పక్షంలో ఇల్లు ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: All that the part and parcel of residential house open plot No.217, extent 150 Sq.yards, (125.41 Sq.mts) in Sy.nos.308,306, 310/Vu, named as "Town Hills Greenway" situated within the limits of Tatikonda Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist..
Bounded by: East: 30ft road, **West:** plot no.220, **North:** plot no.218, **South:** plot no.216 .
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ

భూత్పూర్/హన్వాడ/దేవరకద్ర/ఊట్కూర్, ఫిబ్రవరి 22 : మండలంలోని కప్పెట యూపీఎస్ పాఠశాలలో శనివారం స్వయం పాలనా దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులే తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. డీఈవోగా నందిని, ఎంఈవోగా ప్రవళిక, హెచ్ఎంగా దివ్యశ్రీ వ్యవహరించినట్లు పాఠశాల హెచ్ఎం వెంకట్‌నారాయణ తెలిపారు. అదేవి ధంగా హన్వాడ మండలం లింగన్నపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కలెక్టర్‌గా రామ్‌చరణ్, అదనపు కలెక్టర్ అక్షయ, డీఈవో వేణుగోపాల్, ఎంఈవో గణేశ్ అయ్యారు. అలాగే దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలల్లో శనివారం పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరు పుకొన్నారు. కలెక్టర్‌గా బాలకృష్ణ, డీఈవోగా అశ్వినికుమారి, ఎంఈవోగా సాయివరుణ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ చంద్ర, హారిక వ్యవహరించారు. ఊట్కూర్ మండలంలోని పులిమా విజి శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు హన్మం తొడ్డి, ఉషారాణి, నర్సింహ, రాధికారాణి, శ్రీనివాసులు, హెచ్ఎం రాఘవేందర్, చైర్‌పర్సన్ మంగమ్మ, ఉపాధ్యా యులు సంతోషిమాత, కవిత, ప్రధానోపా ధ్యా యులు కల్పన, ఉపా ధ్యాయులు వసంత్‌కుమార్, నగేశ్, బలరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకద్ర : లక్ష్మీపల్లిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

భూత్పూర్ : కప్పెటలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


ఊట్కూర్ : స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

పాలమూర్, ఫిబ్రవరి 22 : అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంది స్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓబులాయిపల్లిలో నిర్వహించాన ఇందిరమ్మ నమూనా ఇంటిని ఆయన ప్రారం భించారు. అనంతరం పోతన్‌పట్టిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ నిర్వ హించారు. అలాగే రూ.10ల క్షతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారం భించారు. రూ.40ల క్షతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం లక్ష్మీనర్సిం హాస్వామి కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మన్యంకొండ లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయ ప్రాగ ణంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారం భించారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, గృహనిర్మాణ శాఖ డైరెక్టర్ భాస్కర్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నర్సింహా డ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, మాధవరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి

మక్తల్, ఫిబ్రవరి 22 : తెలంగాణ ప్రాంతానికి ఎగువ ప్రాంతంలో ఉన్న కృష్ణానది పై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల నిర్మా ణాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం శనివారం ఓ ప్రక టనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో కృష్ణానది ప్రాంత పరివాహకం ఎడారిగా మారకుండా ఉండాలంటే, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానదిపై అక్రమంగా మూడు టీఎంసీల సామర్థ్యంతో గూడూరు వద్ద నిర్మిస్తున్న రోడ్కం బ్యారేజ్ పనులను వెంటనే అడ్డుకోవాలని పేర్కొన్నారు.

అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు కష్టాలు రావడంతో పాటు, జూరాల జలాశయానికి చుక్కనీరు కూడా చేరే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌పై కౌన్సిలర్ ఫిర్యాదు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 22 : జడ్చర్ల మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మా ణాలు చేస్తున్నా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడంలేదని ఆరో పిస్తూ హైదరాబా డ్‌లోని సీడీఎంఎలో ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్ శశికిరణ్ శనివారం విలేకరులకు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్సులు, మ్యూటేషన్లు, అసెస్‌మెంట్స్ కోసం దర ఖాస్తు చేసుకున్న వారిని కార్యాలయం చుట్టూ తిప్పించి పనులు చేయడం లేదని పేర్కొన్నారు. మున్సిపల్ పాలకవర్గానికి సమాచారం లేకుండా స్క్రాబ్ వేలం వేయడం, కొత్తగా సిబ్బందిని ఏర్పాటు చేయడం వంటివి కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరో పించారు. మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిపై విచారణ జరిపి చర్యలు తీసు కోహాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్ పేర్కొన్నారు.

సీడీఎంఏలో ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ శశికిరణ్

30 ట్రాక్టర్ల ఇసుక పక్కదారి

దేవరకద్ర, ఫిబ్రవరి 22 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టింది. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్య క్రమంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మా ణాలు కొనసా గుతున్నాయి. సీసీ రోడ్ల నిర్మా ణానికి ఇసుక అవసరం కావడంతో రెవెన్యూ అధికారులు మండలంలోని గూర కొండ గ్రామ సమీపంలోని వాగు నుంచి 40 ట్రాక్టర్ల ఇసుక ఇచ్చేం దుకు గానూ బస్వా యిపల్లి గ్రామస్తులు ఒక్కో ట్రాక్టర్‌కు రూ.600 చొప్పున డీడీలు కట్టి తాసీ ల్దార్ కార్యాలయంలో ఇవ్వడంతో అధికారులు వాగు నుంచి ఇసుక తరలించేందుకు గానూ టోకెన్లు జారీ చేశారు. రెవెన్యూ అధికారుల పర్య వేక్షణ లేకపోవడంతో డీడీలు 40 చెల్లిం చగా 70 ట్రాక్టర్‌లు వాగుల నుంచి క్రమంగా తీసుకెళ్లినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో శనివారం బస్వాయిపల్లిలో సీసీ రోడ్డుకు 40 ట్రాక్టర్లు వేసి మిగతా 30 ట్రాక్టర్ల ఇసుక వేయకుండా పక్కదారిలో రూ.4వేలు నుంచి రూ.5వేలకు మండల కేంద్రంలో విక్ర యిస్తున్నట్లు స్థానికులు గుర్తించి రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేయడంతో ఆర్ఐ శర త్‌నాయక్ శనివారం రెండు ట్రాక్టర్లు మండల కేంద్రంలో ఇతరులకు విక్ర యించేందుకు వెళ్తుండగా ఆర్ఐ గుర్తించి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. మండలంలోని బస్వా యిపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి గూర కొండ గ్రామ సమీపంలోని వాగు నుంచి 60 ట్రాక్టర్ల ఇసుకను తరలించే అనుమతు లు ఇచ్చామని తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. కానీ ట్రాక్టర్ యాజమానులు ఇసుకను పక్క దారి పట్టించడంతో ట్రాక్టర్ యాజమానికి ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.5వేల జరిమానా విధించామన్నారు.

శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

మహబూ బ్‌నగర్‌అర్బన్, ఫిబ్రవరి 22 : మహా శివరాత్రి పండుగను పుర స్కరించుకొని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, మహ బూబ్‌నగర్ రీజియన్ నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ సంతో షకుమార్ శనివారం ప్రక టనలో పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు మహబూ బ్‌నగర్ రీజియన్ పరిధిలో 357 ప్రత్యేక బస్సులు ప్రారం భము వుతాయని ఆయన తెలిపారు. అచ్చంపేట్ నుంచి 58 బస్సులు, గద్వాల్ 15, కల్వకుర్తి 34, కొల్లాపూర్ 37, మహబూ బ్‌నగర్ 85, నాగర్‌కర్నూల్ 56, నారాయణపేట్ 23, షాద్‌నగర్ 6, వనపర్తి 43 బస్సులు ఐదు రోజులపాటు శ్రీశైలానికి బయలు దేరుతాయని వెల్లడించారు.

విద్యార్థిని ఆత్మహత్య

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 22 : పట్ట ణంలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న సాయి మనస్వీ(15) ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వెంకటేశ్వర కాలనీకి చెందిన సాయి మనస్వీ అనే విద్యార్థిని స్థానిక రాఘవేంద్ర స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నది. స్కూల్